ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 362 ఆదివారం 29-12-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## మన్మోహన్ సింగ్‌కు
# తుది వీడ్కోలు



**న్యూఢిల్లీ,డిసెంబర్28:** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు

**నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు**

**నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్**

**ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు**

**కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర**

రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.



## కొత్త ఏడాదిలో
# మరింత దూకుడు

### ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం

**చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం**

**అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**




**హైదరాబాద్,డిసెంబర్28:** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపైప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్‌ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం.

## బడుగుల గళం పీజేఆర్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళి**



**హైదరాబాద్,డిసెంబర్28:**
పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

# ప్రతి పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉంది

**తెలంగాణ సాధనలో విశ్వకర్మల పాత్ర కీలకం**

**అఖిలభారత విశ్వకర్మ మహాసభలో ఈటెల రాజేందర్**



**హైదరాబాద్,డిసెంబర్28:** దేశంలో వ్యవసాయం, దుస్తులు ఆఖరికి ఇల్లు కావాలన్నా.. జీవించడానికి కావాల్సిన ప్రతి ప్రధాన పని విశ్వకర్మలతోనే ముడిపడి ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అఖిలభారత విశ్వకర్మ మహాసభను అధ్యక్షుడు కౌలె జగన్నాథం అధ్యక్షతన కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈటల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఆ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ సాధన ఉద్యమంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిలే ఇందుకు నిదర్శనమన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీకి గుజరాత్ రాష్ట్రంలో అత్యంత సన్నిహితంగా ఉన్న వర్గాలు విశ్వకర్మలేనన్నారు. విశ్వకర్మల ఆర్థికాభివృద్ధి కోసం ప్రధాని మోదీ పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ÷ాష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ÷నాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పింఛన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు.

# మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

### 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

**హైదరాబాద్,డిసెంబర్28:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ÷ారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.

## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

**ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ,డిసెంబర్28:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు.

# తెలుగు భాషను కాపాడుకుందాం

**ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం**

**తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం**

**భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే**

**ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు**

**విజయవాడ,డిసెంబర్28:** 'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగు సాహిత్యం, వైభవం గురించి అనర్గళంగా ఇక్కడ మాట్లాడారన్నారు. తెలుగు జాతి అంటే మదరాసీలు కాదని తెలుగు రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణాలు విడిచారన్నారు. పురాణాలు, ఇతిహాసాలు దాటి ప్రజల భాషగా తెలుగు భాష మారిందన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. వాడుక భాషలో మనం ఇంకా ప్రజలకు దగ్గర కాలేదని.. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. కొన్ని దేశాల్లో వారి మాతృభాషలో విద్యాబోధన చేసి అద్భుతాలు సాధించారని వెల్లడించారు. వారి సాంకేతికతను, విజయాలను వారి భాషలోనే రాసుకున్నాయన్నారు. భవిష్యత్తుతరాలకు మాతృభాషపై ఒక గౌరవం కలిగించాయన్నారు. ఆ తరహాలో మన తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 'పర భాషను నేర్చుకోండి... వ్యామోహం పెంచుకోకండి. నా సంస్కృతి నాశనం కాకుండా చూడాలని గాంధీజీ చెప్పేవారు. మాతృభాషలో విద్యను అభ్యసించి చాలా మంది ఉన్నత స్థితికి చేరారు. పెట్టుబడిదారులు ఇంగ్లీషు భాష ఉంటేనే ఉద్యోగాలు అనే పరిస్థితి కల్పించారు. తెలుగు భాషలోచదివి... దేశ విదేశాల్లో రాణిస్తున్న వారు ఎందరో. ప్రజా బాహుళ్యంలో మాతృభాషలోనే అన్ని నిర్ణయాలు ఉండాలి. ప్రభుత్వాలు కూడా తెలుగు భాషలోనే ఆదేశాల కాపీలు ఇచ్చే ఆలోచన చేయాలి. తెలుగు భాష వైభవం వల్లే తెలుగు రాష్ట్రాలకు కీర్తి ఉంటుంది. మన ఆచార, వ్యవహారాలు సక్రమంగా అమలు చేయాలి. అభివృద్ధితో పాటు భాషా సంస్కృతిని అలవాటు చేసుకోవాలి' అని జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. మాతృభాషపై మమకారం ఉన్న వారి వల్లే మన భాషకు గౌరవం దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వంటి వారి వల్ల మన భాషకు, మన తెలుగు వాళ్లకు గౌరవం పెరిగిందన్నారు. మానవ బంధాలతో కూడిన రచనలే కలకాలం ప్రజల్లో నిలుస్తాయని.. కన్యాశుల్కం వంటి రచనలే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులు కన్నా... సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న అని తెలిపారు.

# ఐదుగురు మావోయిస్టులు లొంగుబాటు

## లొంగిపోయిన వారిలో నలుగురు మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు

## ఒక మహిళా దళ సభ్యురాలు




**తొలి సమయం,చర్ల డిసెంబర్ 28**

శనివారం నిషేదిత సీపిఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన నలుగురు ఏరియా కమిటీ సభ్యులు మరియు ఒక దళసభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81బి యెన్,141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగాలొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యుల పూనె, డాటర్ ఆఫ్ కొవ్వల్, 27 సం, ఆర్ / పెద్దగెల్లూరు గ్రామం, తర్రెమ్ పీఎస్ , బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ఘడ్ రాష్ట్రం, వెట్టి దేవ , బాలు, సన్ ఆఫ్ దేవయ్య, 21 సం, గుత్తికోయ, ఆర్ / %శీ%ఎర్రంపాడు గ్రామం, చర్ల మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం,.మడకం ఉంగి , గంగి, వైఫ్ ఆఫ్ వెట్టి బాలు, దేవ (ఏ సీమ్ , చర్ల ప్లాటూన్), 22 సం,%=/శీ%. చెన్నాపురం గ్రామం, చర్ల మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం,రవ్వ సోమ సన్ ఆఫ్ సూల, 25 సం, ఆర్ /%శీ%ఇర్రపల్లి గ్రామం, పామేడు పీఎస్ బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం,మడివి గంగి డాటర్ ఆఫ్ మసల్, 23 సంవత్సరాలు, ఆర్ /%శీ%. రాసపల్లి, పామేడ్ పీఎస్ , బీజాపూర్ జిల్లా, ఛత్తీస్ఘడ్ రాష్ట్రం,పూనెం పాక్షి 2016 సంవత్సరంలో సీయెన్ ఏం సభ్యురాలుగా నిషేదిత సీపిఐ మావోయిస్ట్ పార్టీలో చేరి, 2018 సంవత్సరం లో ధళ సభ్యురాలిగా అనంతరం 2022 లో బాసగూడ ఎల్ ఓ ఎస్ ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది అగ్రనాయకుల ఆదేశాల మేరకు పలు విధ్వంసకర ఘటనలలో పాల్గొనడం జరిగింది.ఈమెపై 04 లక్షల రూపాయల రివార్డ్ కలదువెట్టి దేవ బాలు 2018 సంవత్సరంలో నిషేదిత సీపీఐ మావోయిస్ట్ పార్టీలో సభ్యుడిగా చేరినాడు.2019 నుండి 2022 వరకు చర్ల ఎల్ ఓ ఎస్ లో మిలిషియా సభ్యుడిగా పని చేస్తూ పార్టీ నాయకుల ఆదేశాలతో భద్రతా బలగాలపై ఎన్నో దాడులకు పాల్పడ్డాడు. అనంతరం ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది అగ్ర నాయకుల ఆదేశాల మేరకు 2022 ఆగస్ట్ లో కుర్నపల్లిలో ఇర్ప రాముడు ను హత్యచేసిన ఘటనలో, 2023 ఫిబ్రవరిలో కుంజర్ అంబుష్ (సి జి ) దాడిలో ముగ్గురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలో 2024 ఆగస్ట్ లో చెన్నాపురంలో నీల్సో ఏ రాధా ను హత్యచేసిన ఘటనల్లో కీలకంగా వ్యవహరించాడు. ఇతనిపై 04 లక్షల రూపాయల రివార్డ్ కలదుమడకం ఉంగి గంగి 2018 సంవత్సరంలో సి యెన్ ఏం సభ్యురాలిగా నిషేదిత సీపీఐ మావోయిస్ట్ పార్టీలో చేరి, 2019లో చర్ల ఎల్ ఓ ఎస్ కు బదిలీ అయ్యి 2021 లో టేకులగూర్మ(సి జి ) లో మావోయిస్ట్ ల దాడిలో 24 మంది భద్రతా సిబ్బంది చనిపోయిన ఘటనలో కీలకంగా వ్యవహరించినది.అనంతరం 2024 లో చర్ల ఎల్ ఓ ఎస్ ఏరియా కమిటీ సభ్యురాలిగా పదోన్నతి పొంది ఇప్పుడు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.

2024 జనవరిలో ధర్మారం మరియు చింతవాగు సిఆర్పీఎఫ్ క్యాంప్ లపై దాడి ఘటనలలో పాల్గొన్నది. ఈమెపై 04 లక్షల రూపాయల రివార్డ్ కలదురవ్వ సోమ 2010 సంవత్సరం లో బాలల సంఘంలో సభ్యుడిగా పార్టీలో చేరి, అనంతరం 2017 నుండి 2021 వరకు ధళ సభ్యుడిగా పామేడ్ ఏరియా, సౌత్ బస్తర్ డి వి సి లో పనిచేసి చత్తీస్ఘడ్లో అనేక విధ్వంసకర ఘటనలలో పాల్గొన్నాడు. అనంతరం 2023 లో ఏరియా కమిటీ సభ్యుడిగా పదోన్నతి పొంది ఇప్పుడు పామేడ్ ఏరియా ఇన్స్ట్రక్టర్ గా పని చేస్తున్నాడు. ఇతనిపై 04 లక్షల రూపాయల రివార్డ్ కలదు మడివి గంగి 2018 లో బాలల్ సంఘం లో చేరి, 2019లో ఎర్రపల్లి ఆర్ పీ సి లో మిలిషియా సభ్యురాలిగా అనంతరం పామేడ్ ఎల్ ఓ ఎస్ లో ధళ సభ్యురాలిగా భద్రతా బలగాలపై ఎన్నో దాడులలో పాల్గొనడం జరిగింది. ఈమెపై లక్ష రూపాయల రివార్డ్ కలదు గత కొంతకాలంగా లొంగిపోయిన మావోయిస్టు పార్టీ నాయకులు మరియు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం తరపున జిల్లా పోలీసులు కల్పిస్తున్న సౌకర్యాలను గ్రహించి జనజీవన స్రవంతిలో కలిసి మెరుగైన జీవితం గడపాలని నిశ్చయించుకొని తమ స్వార్ధ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమపై చూపుతున్న వివక్షను గ్రహించి పూనెం పాక్షి, వెట్టి దేవ, మడకం ఉంగి, రవ్వ సోమ మరియు మడివి గంగి మావోయిస్ట్ పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగినది.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారులు వద్ద గానీ సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయే దళసభ్యులకు జీవనోపాధి,పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంది తెలియచేసారు .

# అబూజ్మాడ్‌లో ఏం జరగబోతుంది

## యాంటీ నక్సల్స్ ఆపరేషన్



**తొలి సమయం చర్ల, డిసెంబర్ 28**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ లో ఈ సంవత్సారం మావోయిస్టులపై భద్రతా బలగాలు ఘనవిజయం సాధించాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇచ్చిన పనిని నెరవేర్చడానికి, 2025 సంవత్సరం ప్రారంభంలో అబుజ్మద్ ప్రాంతంలో ఉన్న పెద్ద మావోయిస్టులను చుట్టుముట్టడానికి భద్రతా విభాగం వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఇందుకోసం రాజధాని ఏడీజీ, డీఎస్పీ స్థాయి సీనియర్ అధికారులు అబుజ్మద్ ప్రాంతంలో రాత్రి బస చేసి సైనికులతో కలిసి ఆపరేషన్లో పాల్గొంటారు. కోట్లాది రూపాయల పారితోషికం ముట్టజెప్పిన మావోయిస్టుల పెద్ద నాయకులు మాడ్, ఇంద్రావతి ప్రాంతాల్లో ఉన్నట్లు సమాచారం తో ఈ బడా నక్సల్ నేతలందరినీ చుట్టుముట్టేందుకు కేంద్ర స్థాయి నుంచి ప్లాన్ వేశారు.రాబోయే సంవత్సరం ప్రారంభంలో దళాలు మొత్తం అబుజ్మద్‌ను చుట్టుముట్టనున్నాయి మరోవైపు అబుజ్మద్, ఇంద్రావతి కోర్ ప్రాంతాల్లో 400 మందికి పైగా సాయుధ మావోయిస్టులు సంచరిస్తున్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందింది. ఇప్పుడు, ఈ ఇన్‌పుట్‌ల ఆధారంగా, భద్రతా దళాలు మావోయిస్టుల రహస్య స్థావరాలలో భారీ ఆపరేషన్ నిర్వహించబోతున్నాయి.2026 సంవత్సరానికి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని భద్రతా బలగాలు 2025లోనే సాధిస్తున్నాయని నిపుణులు కూడా భావిస్తున్నారు. మావోయిస్టులతో చివరి నిర్ణయాత్మక యుద్ధం 2025లో జరుగుతుందని కూడా చెబుతున్నారు. ఛత్తీస్గఢ్ రాష్ట్రం , బస్తర్ నుంచి మావోయిస్టు సంస్థను అంతమొందించేందుకు సైనికులకు టార్గెట్ పెట్టినట్లు బస్తర్ ఐజి సుందర్ రాజ్ పి . ఇప్పుడు రాబోయే రోజుల్లో మాడ్ ప్రాంతంలో పెద్ద ఆపరేషన్ ప్రారంభించనున్నారు.

# త్యాగాల ఘనత పోరాటాల చరిత్ర ఎర్రజెండది

## - పల్లె పల్లెల్లో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు



**తొలి సమయం కరీంనగర్, డిసెంబర్ 28**

భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో సిపిఐ జెండాను లంకదాసరి కళ్యాణ్ అద్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు ఆవిష్కరించి పార్టీ నాయకులతో కలిసి గుండ్లపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం సీనియర్ కమ్యూనిస్టు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు మాట్లాడుతూ త్యాగాల ఘనత పోరాటాల చరిత్ర ఎర్రజెండదని,సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,త్యాగాల ఘనత పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు.

ఈ భారత దేశంలో మెట్టమెదటి సారిగా పుట్టిన ఎకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ దున్నేవాడికే భూమి కావాలని ప్రతి మనిషి ఈ దేశంలో నివసించేందుకు కుడూ గుడు గుడ్డ కావాలని ప్రజాపోరాటాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అయన అన్నారు.ఎన్నో సమరశీలపోరాటాలకు నాందిపలికి బానిసత్వం పెట్టుబడిదారి దోపిడీ వ్యవస్థ నుండి విముక్తి కలిగించిన పార్టీ అని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంది రవిందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు దొనికన అనిల్,మండల నాయకులు ఒజ్జ కొంరయ్య ,జడల రాజేషం,ఒడ్నాల వెంకటేష్, పుట్ట సంపత్,బాషవేణి శ్రీనివాస్,నలువాల రవి, కొమ్ముల సమ్మయ్య ,బాషవేణి ఒదెలు,కదిరి తిరుపతి, ముష్కె రవి,రాజు, సురేష్,సురేష్,ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తూ చర్యలతో వరంగల్ కమిషనరేట్‌లో నేరాల అదుపు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తొలి సమయం, వరంగల్, డిసెంబర్ 28**

నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ మీడియా సమావేశంలో తెలియజేసారు. పోలీస్ కమికషనర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని. అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని. మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం, మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని. సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిరదని. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు కాబడ్డారు. నేరాలకు సంబంధించి పోలీసులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, దేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

# పేద మహిళలకు చీరలు పంపిణి

## గ్రేస్ సొసైటీ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణి

## పాల్గొన్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ



**తొలి సమయం,చర్ల డిసెంబర్ 28**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చర్ల మండలంలోని శనివారం 60 మంది పేద మహిళలకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.గత మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీ ఛైర్మన్ జాకబ్ సేవలను పలువురు అభినందించారు. ఈ సందర్భం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ పూర్తిగా వెనుకబడిన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.రానున్న నూతన సంవత్సరంలో పేద మహిళలు, వృద్ధులు, వితంతువులు నూతన వస్త్రాలు ధరించి ఆనందంగా ఉండాలని ఆకాంక్షతో ఈ దుస్తులను పంపిణీ చేసినట్లు ఆ సంస్థ చర్ల ఏరియా ప్రతినిధి పి. సోలోమన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి లక్ష్మినారాయణ, రాజమ్మ సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్.ఏసుదాసు, దేవిడ్ పాల్ రూతు రిబుక గాబ్రియేల్ తదితరులు పాల్గొన్నారు.




# ఐఈడి బాంబు నిర్వీర్యం చేసిన పోలీసులు

**తొలి సమయం,చర్ల, డిసెంబర్ 28**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం పోలంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భద్రతా బలగాలకు హాని కలిగించే ఉద్దేశంతో దోర్నపాల్ నుండి జాగరగుండ వెళ్లే రహదారికి సమీపంలో మావోయిస్టులు అమర్చిన 20 కిలోల 02 కమాండ్ ఐ ఈ డి ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. సీఆర్పీఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్న ఐఈడి సురక్షితంగా నిర్వీర్యం చేయబడింది.

# బిసి సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలిపిన తీన్మార్ మల్లన్న టీం



**తొలి సమయం జమ్మికుంట, డిసెంబర్ 28**

స్థానిక సంస్థలలో ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం నాడు హన్మకొండ జిల్లాలో ఏకాశీల పార్క్ వద్ద బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది.వారికీ మద్దతుగా బీసీల ఆశజ్యోతి బీసీల కోసం అహర్నిశలు పరితపించే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆశయాలకానుగుణంగా హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం ఈ సత్యగ్రహ దీక్షలో పాల్గొని కచ్చితంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ బీసీ లకు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆజాద్ యూత్ ఫెడరేషన్ హుజురాబాద్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీం ఇంచార్జి కొంగంటి రాజుకుమార్, కో కన్వీనర్ దాట్ల శ్రీనివాస్,కమలాపూర్ మండలం అధ్యక్షులు కోవరాజు సాగర్, జమ్మికుంట మండలం అధ్యక్షులు నేదురు కుమారస్వామి, ఇల్లంతకుంట మండలం అధ్యక్షులు దేవరాజు, వినవంక అధ్యక్షులు వినయ్ చందర్,సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రవీణ్. సంధ్యాల వెంకటేశ్వర్లు టీం సభ్యులు పాల్గొన్నారు.

# మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

## సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు

## గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు

## తాజాగా పివికి జరిగిన అవమానంపై సర్వత్రా చర్చ

**న్యూఢిల్లీ,డిసెంబర్28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లిలోని నిగమ్ బోధ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లిలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహరావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహరావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు.

# గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టిల సమస్యలు పరిష్కరించాలి

**- సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి : టిపిటిఎఫ్**

**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 28:**
రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖలో మరియు సమగ్ర శిక్ష అభియాన్ లో గత 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లుగా పనిచేస్తున్న వారి యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారు చేస్తున్న నిరవధిక సమ్మెను విరివింప చేయాలి పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాపరంగా న్యాయం జరిగేటట్లు చూడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఇల్లందు మండల అధ్యక్షులు బి వెంకట్రా%శీ%,ప్రధాన కార్యదర్శి పి. సర్వేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు.కేజీబీవీ మరియు ఐటిడిఏ సిఆర్టి లను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు అప్పటివరకు పిఆర్సి 2020 ప్రకారం మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని అన్నారు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలనిఅన్నారు ,పెండింగ్ జీతాలు అన్నిటిని వెంటనే వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని అన్నారు రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలని,హెల్త్ కార్డులు మంజూరు చేయాలనిఅన్నారు ,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అన్నారు మరణించిన సిఆర్టి లకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగము ఇవ్వాలని అన్నారు రిటైర్మెంట్ బెనిఫిట్ 15 లక్షలు ఇవ్వాలని కోరారు.పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చిలో ఉండటం



సిఆర్టి లు సమ్మెలో ఉండటంతో విద్యార్థులకు నష్టం జరుగుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం గత 18 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ సిబ్బంది అదేవిధంగా గత తొమ్మిది రోజుల సమ్మె చేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టి ల రాష్ట్ర నాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# వరంగల్ జిల్లాలో డబ్ల్యూజేఐ ఆవిర్భావం

**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 28:**
భారతీయ మజ్దూర్ సంఘ్ కు అనుబంధంగా ఏర్పడి పాత్రికేయుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) వరంగల్ జిల్లాలో ఆవిర్భవించింది. . స్థానిక బాల సముద్రంలో శనివారం జరిగిన సన్నాహక సమావేశానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య రామయ్యలు ఈ సమావేశంలో ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఇతర యూనియన్లు విఫలమయ్యాయని వారు ఆరోపించారు. అరవయ్యేళ్లుగా జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని








చెప్పుకుంటున్న సంఘాల వైఫల్యమే నేటి పాత్రికేయుల దుస్థితికి కారణమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో నిఖార్సయిన సంఘంగా డబ్ల్యూజేఐ జాతీయ స్థాయిలో ఆవిర్భవించిందని పేర్కొన్నారు. 17 రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వర్తిస్తూ పాత్రికేయుల సమస్యలపై పోరాడుతోందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే విలేకరులకు ఏ ఆపద వచ్చినా డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేసే డబ్ల్యూజేఐలో వరంగల్ జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున చేరాలని కోరారు. కొద్ది రోజుల్లోనే తెలంగాణలో తాము అతి పెద్ద జర్నలిస్టు సంఘంగా ఆవిర్భవించగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

**పాత్రికేయులకు పురస్కారాలు**
పాత్రికేయులను ప్రోత్సహించేందుకు జనవరిలో రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి పదో తేదీలోగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా పురస్కారాలకు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు.

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా తాటి పాముల సునీత నియామకం

**గతం 10సంవత్సరాలుగా జిల్లా కోర్టు లో సునీత నిరుపేదల కేసులు ఉచితంగా పరిష్కారం చేసారు**

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 28:**
జిల్లా గార్ల మండలం గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన తాటి పాముల సునీత గత పది సంవత్సరాలుగా లాయర్ గా మహబూబాబాద్ కోర్టు నందు పనిచేస్తున్నారు.ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఉత్తర్వులలో మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జిస్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ తాటి పాముల సునీత ను ప్రభుత్వం నియమించడంతో శు క్రవారం ఆమె విధుల్లో చేరారు.గత పది సంవత్సరాలుగా అనేకమంది నిరుపేదలకు ఎన్నో విధాల ఆదరిస్తూ తన వంతు సాయంగా ఉచితంగా అనేక కేసులను పరిష్కరించారు. రాబోవు



కాలంలో తన వంతు బాధ్యతగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు తన వంతు బాధ్యతగా సేవ చేయడమే తన కర్తవ్యం అంటు మీడియాకు తెలిపారు.

ఇంత చిన్న వయసులోనే ప్రభుత్వం తనను గుర్తించి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ న్యాయవాదులకు,తోటి కోర్టు కార్యాలయ ఉద్యోగులకు శుభాకాంక్షలు అనంతరం కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, స్నేహితులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులు,బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు తాటి పాముల సునీతను అభినందించారు.

# డబ్ల్యూజెఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా వేముల అయోధ్య రామయ్య ఎంపిక

**వరంగల్ బాలసముద్రంలో డబ్ల్యూ జే ఐ ఆవిర్భావ సన్నాహక సభ**




**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 28:**
నేషనల్ మజ్దూర్ సంగ్ కు అనుబందంగా ఏర్పడి పాత్రికేయ సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో కృషి చేస్తున్న యూనియన్ డబ్ల్యూ జెఐ, వరంగల్ బాల సముద్రం ఆవిర్భావ సన్నాహక సమావేశం జరిగింది. డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో డబ్ల్యూ జె ఐ ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్ రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ సమక్షంలో డబ్ల్యు జె ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మానుకోట జిల్లాకు చెందిన తొలి సమయం తెలుగు దినపత్రిక ఎడిటర్ వి అయోధ్య రామయ్య ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసారు.. సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఇతర యూనియన్లు విఫలమయ్యాయని ఆరోపించారు. 60 ఏళ్లుగా జర్నలిస్టులకు ప్రాతిని ధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాల వైపల్యమే నేటి పాత్రికేయుల దుస్థితికి కారణమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో నికార్సైన సంఘంగా డబ్ల్యుజేఐ జాతీయస్థాయిలో ఆవిర్భవి ంచిందని పేర్కొన్నారు. 17 రాష్ట్రాల లో కార్యకలా పాలు నిర్వహిస్తూ పాత్రికేయుల సమస్యలపై పోరాడుతోందని తెలిపారు క్షేత్రస్థాయిలో పనిచేసే విలేకరులకు ఏ ఆపద వచ్చిన డబ్ల్యుజెఐ అండగా ఉంటుందని తెలిపారు జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేసే డబ్బులు జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున చేరాలని కోరారు కొద్ది రోజుల్లోనే తెలంగాణలో తాము అతిపెద్ద జర్నలిస్టు సంఘంగా ఆవిర్భవించగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు

**పాత్రికేయులకు పురస్కారాలు**
పాత్రికేయులను ప్రోత్సహించేందుకు జనవరిలో రాష్ట్రస్థాయిలో పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. జనవరి 10వ తేదీలోగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ సందర్భంగా పురస్కాలకు సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేశారు







## ఇల్లందు మండల కేంద్రంలో
# కొనసాగుతున్న టోకెన్ సమ్మె



**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 28:**
ఇల్లందు మండలంలో గ్రామ పంచాయితీ కార్మికుల టోకెన్ సమ్మె కొనసాగుతుంది రెండోవ రోజు స్థానిక శాసన సభ్యులు కోరం కనకయ్య సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రభుత్వం తో మాట్లాడి సమస్యలు పరిష్కరింప జేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ,ఇతర కార్మిక సంఘాల నాయకులు యాకూబ్ శావలి, రాంసింగ్, తోడేటి నాగేశ్వరరావు, నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన
## మండల కాంగ్రెస్ అధ్యక్షులు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్ 28**
దంతాలపల్లి మండలంలో బీర్ శెట్టి గూడెం ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ నిధుల కింద విడుదలైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో తిరిగి అందజేసినారు గ్రామానికి చెందిన చెక్కుల పంపిణీ చేసిన ఏఎంసి వైస్ చైర్మన్ మరియు దంతాలపల్లి మండల అధ్యక్షులు బట్టు నాయక్ జిల్లా నాయకులు సాదు లింగారెడ్డి మద్దుల రామిరెడ్డి కమ్మినేని సతీష్ ఏఎంసీ డైరెక్టు కొమ్మువాసు నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కడుపుగంట హరికృష్ణ మండల నాయకులు నెమ్మదిగా ఎస్కే జానీ గ్రామ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 18 వసంతాలు పూర్తిచేసిన
# తొర్రూర్ ఆర్యభట్ట స్కూల్

**ముఖ్య అతిథులు జేడీ లక్ష్మీనారాయణ**

**ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్**






**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 28**
తొర్రూరు మండలంలోని ఆర్య భట్ట స్కూల్ స్థాపించి 18 వసంతాల కార్యక్రమం ఏర్పాటు చేసినారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జేడీ లక్ష్మీనారాయణ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ చాటు రామచంద్రనాయక్ పాల్గొన్నారు క్రమశిక్షణ అనేది వ్యక్తి మరియు తరగతి గది వాతావరణం రెండింటిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని సాధార ణంగా భావిస్తారు. క్రమశిక్షణా చర్యలను ఉపయోగించడం అనేది తరగతికి పర్యవసానాలను ప్రతిబింబించడానికి మరియు తెలుసుకోవడానికి, సామూహిక విలువలను పెంపొందిం చడానికి తరగతి గదికి ఆమోదయోగ్యమైన ప్రవర్తనను ప్రోత్స హించడానికి ఒక అవకాశంగా ఉంటుంది. కమ్యూనిటీలలోని విలువల యొక్క వైవిధ్యాన్ని గుర్తించడం వలన విభిన్న క్రమ శిక్షణా పద్ధతుల పట్ల అవగాహన మరియు సహనం పెరుగు తుంది. ప్రతి ఒక్క విద్యార్థికి తల్లిదండ్రులు ఒక బాధ్యతా యుతంగా ఉంటే విద్యాలయం అన్నది విద్యార్థి జీవితాలను మారుస్తుంది విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా చేసుకొని గత 18 సంవత్సరాలుగా నిలకుర్తి మధుకర్ రెడ్డి పాఠశాలను స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతోమంది పిల్లలను తమ స్కూల్ ద్వారా ప్రయోజకులను చేసిన ఘనత ఆర్యభట్ట స్కూల్ కి దక్కింది అని పేర్కొన్నారు.

# జమిలి జపంలో నిజాలు మరుగు !




**తొలి సమయం హైదరాబాద్,**

రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలనుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷-నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఎ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే 2024 కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహారిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా 2024 మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధాన ంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న భారత్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. విఎంత ఖర్చుపెట్టయినా ఎన్నికైతే అధికార పార్టీలోకి ఫిరాయించి డబ్బు సంపాదిం చవచ్చనే ధోరణి కనిపిస్తోంది. పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా మారయి. చట్టంతో అడ్డుకట్ట వేయలే కపోతున్నాం. అందుకే ఇక్కడి నుంచే సంస్కరణ మొద లు కావాలి. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా పార్టీ మారిన వెంటనే వారి సభ్యత్వం ఎవరి ప్రమేయం లేకుండా తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణు చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షిస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాంధీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి. ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకో ణాలతో కోటానుకోట్లు కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబుడుతు న్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు 25 నుంచి 50 శాతానికి ఎగబాకారు. నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాం తం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతం త్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహి ంచే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకా న్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నిక లకు వెళితే అర్థం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.

# తిరుగులేని నేతగా జనసేనాని

**- 2024 ఎన్నికలతో సమర్థనాయకుడిగా అవతరణ**

**- సమస్యల పరిష్కరంలో చొరవతో ప్రజలకు చేరువ - అద్భుత విజయంతో ప్రజానాయకుడిగా పవన్**



**అమరావతి,డిసెంబర్28:** ఈ యేడాది ఎన్నికల్లో అసలుసిసలు హీరోగా పవన్ కళ్యాణ్ అవతరించయారు. గత ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్కసీటు గెలిచిన జనసేన..ఈ యేడాది సార్వత్రిక ఎన్నికల్లో విజృంభించింది. దీంతో పవన్ కళ్యాణ్ తిరుగులేని నేతగా ఎదిగారు. ఓ రకంగా చెప్పాలంటే ఎపిలో బలమైన నేతగా పవన్ అవతరించారు. అలాగే ఆయన డిప్యూటి సిఎంగా ప్రజాసమస్యలపై స్పందిస్తూనే, పరిష్కిరం కోసం చేస్తున్న కృషి ప్రజల్లో నిజమైన నేతగా నిలుపుతోంది. తిరుమల లడ్డూ వ్యవహారంతో హిందువుల్లో బలమైన ప్రశ్నించే నేతగా ఎదిగారు. దీంతో దేశ ప్రజల దృష్టిని కూడా పవన్ కళ్యాణ్ ఆకర్షించారు. పవన్ కళ్యాణ్ మాత్రం సనాతన ధర్మాన్ని రక్షించుకోవల్సిన అవసరం ఉందని, తమ పార్టీ సనాతన ధర్మ పరిరక్షణకు కృషిచేస్తుందని బహిరంగంగా ప్రకటించడంతో పాటు తిరుపతిలో ఓ సభ ఏర్పాటుచేసి డిక్లరేషన్ ప్రకటించారు. దీంతో ఏపీలో సనాతన ధర్మ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్‌గా పవన్ కళ్యాణ్ గుర్తింపు పొందారు. ఇతర మతాలను గౌరవిస్తూనే సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవల్సిన అవసరాన్ని ధైర్యంగా చెప్పారు. దేశ స్థాయిలో సనాతన ధర్మ పరిరక్షణకు అవసరమైతే తాను నాయకత్వం వహిస్తాననే రీతిలో సందేశం ఇచ్చారు. 2024 సంవత్సరం పవన్‌కు లక్కీ ఇయర్‌గా చెప్పుకోవచ్చు. 2014లో పార్టీ పెట్టినప్పటి నుంచి 2023 వరకు పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎలాంటి విజయాలను చూడలేదు. కానీ 2024లో తాను ఊహించదానికంటే ఎక్కువ విజయాలను అందుకున్నారు. తనతో పాటు జనసేన పార్టీకి 2014 కలిసొచ్చిందనే చెప్పుకోవాలి.మహారాష్ట్ర ఎన్నికలు దేశం దృష్టిని ఆకర్షించాయి. ఇండియా (మహా వికాస్ అఘాడీ), ఎన్డీయే(మహాయుతి) కూటమి మధ్య హోరాహోరీ పోరు నడిచింది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎక్కువ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవడంతో శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే ఉత్కంఠ నెలకొంది. రెండు కూటములు అధికారంపై ధీమా వ్యక్తం చేశాయి. చివరకు ఎన్డీయే కూటమి భారీ విజయం సాధించింది. ముఖ్యంగా గతంలో తెలుగు ఓటర్లు ఎక్కువుగా ఉండే నియోజకవర్గాల్లో కాంగ్రెస్ లేదా ఆ పార్టీ మద్దతు దారులు ఎక్కువుగా గెలుపొందేవారు. ఈసారి పవన్ కళ్యాణ్ తెలుగు ఓటర్లు ఎక్కువ ప్రభావం చూపించే నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో మహాయుతి కూటమి మంచి ప్రదర్శన కనబర్చింది. దీంతో పవన్ కళ్యాణ్ ఇమేజ్ తెలుగు రాష్ట్రాలను దాటి జాతీయస్థాయికి వెళ్లింది. బిజెపిలో కూడా పవన్ కళ్యాణ్ పట్ల కొంత ఆరాధ్యభావం పెరిగింది. మరోవైపు ఎన్డీయే సమావేశాల్లో పవన్ కళ్యాణ్‌ను ప్రధాని మోదీ ప్రశంసలతో ముంచెత్తడం ఆయన ఇమేజ్‌ను దేశ స్థాయిలో మరింత పెంచింది. మొన్నిటి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన 21 శాసనసభ, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలుపొంది జనసేన వంద శాతం విజయం సాధించింది. ఈ ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఉండదని, పవన్ కళ్యాణ్ రాజకీయాలకు పనికిరారంటూ ఎంతోమంది ఎన్నో విమర్శలు చేసినా ఆయన పట్టించుకోలేదు. మాజీ సిఎం జగన్ అయితే పవన్ కళ్యాణ్ పెళ్లిళ్లపై ఎకసక్కాలు ఆడారు. వరుస విమర్శలు చేశారు. కానీ అవన్నీ వైసిపికే తగిలి ఆ పార్టీ మట్టికొట్టుకు పోయింది. గత దశాబ్ద కాలంలో రాజకీయంగా పవన్ బాగా పరిణతి చెందారు. ఏవిధమైన వ్యూహాలతో ముందుకెళ్లాలో సరిగ్గా అంచనా వేసుకోగలిగారు. అప్పటి అధికారపక్షం వైసీపీ ఎన్ని ఇబ్బందులు పెట్టినా, వ్యక్తిగతంగా టార్గెట్ చేసినా వెనక్కి తగ్గలేదు.. ప్రతి విమర్శకు ధీటైన జవాబుఇస్తూ ముందుకుసాగారు. వారాహి యాత్రతో ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోనన్న మాటపై చివరివరకు నిలబడుతూ.. బీజేపీ, టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదరడంతో పవన్ కళ్యాణ్ కీలకపాత్ర పోషించారు. జనసేనకు సీట్ల కేటాయింపుపై ఎన్నో రకాల విమర్శలు వచ్చినా.. తాను పోటీచేసే అన్ని స్థానాల్లో గెలిచి సత్తా చాటడమే తన ముందున్న కర్తవ్యమంటూ ముందుకెళ్లారు. చివరకు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ముందు వరకు జనసేన ఓ రాజకీయపార్టీ.. ఎన్నికల తర్వాత ఆపార్టీ ఓ శక్తిగా మారింది. పవర్ ఉంటే ఏదైనా చేయ్యెచ్చు.. జనసేన లక్ష్యం చేరుకోవాలంటే పవర్ కావాలంటూ పవన్ కళ్యాణ్ పదేపదే వ్యాఖ్యానించే వారు. ఎన్నికల తర్వాత ఏపీ ప్రభుత్వంలో జనసేన భాగస్వామిగా ఉంది. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించారు.

## మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

**సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు**

**దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ**

**ఎక్స్ వేదికగా సూటిగా ప్రశ్నలు**

**పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?**



**న్యూఢిల్లీ,డిసెంబర్27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్య క్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్ఠా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందు నుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు...రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నా న్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్ఠా ముఖర్జీ ప్రశ్నించారు.తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ(అచిఅ)సమావేశం కూడా నిర్వహిం చకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండి పడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణిం చారు.ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించ కపోవడంపై శర్మిష్ఠా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహిం చలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్ర పతి కెఆర్ నారాయణన్‌కు నివాళులర్పించేందుకు సీడ బ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విష యంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమిం చదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వ హించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భైతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.

## దల్లేవాల్‌కు వైద్య సాయం అందకుండా అడ్డంకులు

**రైతుసంఘాల తీరుపై మండిపడ్డ సుప్రీం**

**న్యూఢిల్లీ,డిసెంబర్28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయ స్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101